# భారత్ ఇరాన్ ల మధ్య ప్రభుత్వాంతర MOU

మే 6, 2015

ఇరాన్ లోని చాబహార్ పోర్ట్ అభివృద్ధి లో భారత్ పోషిస్తున్న పాత్రను పురస్కరించుకొని భారత షిప్పింగ్ మరియు రోడ్ ట్రాన్స్పోర్ట్ & హైవేస్ మంత్రివర్యులు H.E. శ్రీ నితిన్ గడ్కారీ మరియు ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ట్రాన్స్పోర్ట్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రివర్యులు H.E. డా. అబ్బాస్ అహ్మద్ అఖౌంది లు ఈ రోజు ఓ ప్రభుత్వాంతర MOU పై సంతకాలు చేశారు.

ఈ MOU పై సంతకం జరగడంతో, చాబహార్ పోర్ట్ లోని రెండు బెర్తులను భారతీయ సంస్థలు లీజుపై ఇవ్వటానికి మరియు వాటిని కంటైనర్ మరియు బహుళ ప్రయోజన కార్గో టెర్మినల్ గా తయారు చేసేందుకు గాను ఓ వాణిజ్య ఒప్పందము కుదుర్చుకోవటానికి భారతీయ మరియు ఇరాన్ వాణిజ్య సంస్థలు సంప్రదింపులు చేయటానికి అవకాశం ఏర్పడింది.

చాబహార్ పోర్ట్ లో కంటైనర్ మరియు బహుళ ప్రయోజన కార్గో టెర్మినల్ ఏర్పాటు అఫ్ఘానిస్తాన్ లో ప్రస్తుతం వాడుతున్న సన్నటి పూలదండ వంటి రహదారి నెట్వర్క్ కాకుండా, సముద్ర రేవు మార్గం ద్వారా కొత్త అవకాశం కల్పించి తద్వారా ప్రాంతీయ మరియు విశ్వ విపణులకు  అఫ్ఘానిస్తాన్ కనెక్టివిటీ ని గణనీయముగా పెంచటమే కాకుండా, ఆఫ్ఘనిస్తాన్ లో జరుగుతున్న పునర్నిర్మాణ మరియు సహాయక చర్యలకు కూడా గట్టి వూతమును ఇవ్వగలదు.

మే 6, 2015